RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 41 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | బుధవారం 20-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## పాలమూరు - రంగారెడ్డిని

# యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- ఇతర ప్రాజెక్టుల విషయంలోనూ భూసేకరణ పూర్తిచేయాలి
- భూ సేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకూడదు
- ఉమ్మడి మహబూబ్ నగర్ నేతల సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్** పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల విషయంలో కూడా భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులతో ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఈ సందర్భంగా కీలకమైన సూచనలు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని

2లో..

## బండి భగీరథ్ కేసులో

# మరో సిట్ ఏర్పాటు

- బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక పరిణామం
- మరో సిట్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సోషల్ మీడియా పోస్టులపై కొత్త సిట్ దర్యాప్తు



హైదరాబాద్‌గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా బండి భగీరథ్ పోక్సో కేసు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. మీడియా కంటే ముందే ఈ కేసు, దానికి సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బండి భగీరథ్ ఫోటోలు, వీడియోలు, ఆడియోలు, చాటింగ్‌లు ఇవి అంటూ తెగ వైరల్ చేశారు. ఈ క్రమంలోనే కొందరు మైనర్ అయిన బాధితురాలి ఫోటోలు, వీడియోలను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో స్పందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసులో కఠిన దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయగా.. బండి భగీరథ్‌ను లొంగిపోయారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇదే కేసుకు సంబంధించి మరో సిట్ ఏర్పాటు చేయడం గమనార్హం. బండి భగీరథ్ పోక్సో కేసులో సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి విచారణ జరిపేందుకు హైదరాబాద్ పోలీసులు మరో సిట్‌ను ఏర్పాటు చేశారు. బండి భగీరథ్ కేసులో వాదనలు వింటున్న హైకోర్టు జడ్జిని టార్గెట్ చేస్తూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చాలా అనుచిత పోస్టులు, దుష్ప్రచారం జరిగింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ఇప్పటికే ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పోస్టలపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న నెల్లూరుకు చెందిన దామోదర్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంలో మరికొంతమందిపైనా కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ న్యాయవ్యవస్థను కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు

2లో..

## దేశంలో ఆర్థిక తుఫాను రాబోతోంది

- సామాన్యులకు ఇబ్బంది తప్పదన్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ** దేశ ఆర్థిక పరిస్థితిపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఆర్థిక తుఫాను రాబోతోందని, ప్రజలందరూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనక తప్పదని బాంబు పేల్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చబోతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సామాన్యుల ఆర్థిక భారం మోయక తప్పదని బిలియనీర్లకు అనుకూలంగా ఆర్థిక వ్యవస్థను మోదీ మార్చేశారని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా ఈ విషయమే తాను ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ప్రధాని ఆర్థిక విధానాలతోనే దేశానికి ఈ దుస్థితి రాబోతుందని రాహుల్‌గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని ఐదు దేశాల పర్యటనపై రాహుల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు వల్ల అంబానీ, అదానీలకు ఏమీకాదని, సామాన్యులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారని అన్నారు. సంక్షోభ సమయంలో విదేశీ ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు చెబుతున్న మోదీ తాను మాత్రం ప్రపంచమంతా పర్యటిస్తున్నారని

2లో..

# తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా

- వేట నిషేధ సమయంలో రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీవీడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ




**అమరావతి** "చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చేపల వేట నిషేధ కాలానికి గాను 1,30,796 మత్స్యకార కుటుంబాలకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. సీఎం ప్రసంగిస్తుండగానే లబ్ధిదారుల ఫోన్లకు డబ్బులు జమ అయినట్లు సందేశాలు రావడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. "ఈ తీరం మనది, ఈ బోటు మనదే, ఇక్కడి సంపద కూడా మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు,"

2లో..

## ప్రమాదకరమైన వీధి కుక్కలకు

# కారుణ్యమరణం

- సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ** వీధి కుక్కల స్వైరవిహారం, కుక్క కాట్ల మరణాలపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన, సంచలన తీర్పును వెలువరించింది. ఈ సమస్యపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వాలకు, మున్సిపల్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడులు నిత్యకృత్యంగా మారి, పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్న ఉదంతాలపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రజలు, ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, విదేశీ పర్యాటకులు కుక్క కాట్లకు

2లో..

## తెలంగాణ నిరుద్యోగులకు

# భారీ ఊరట

- ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి 44కు పెంపు!

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షల మంది నిరుద్యోగులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్‌ల్లో ప్రత్యక్ష నియామకాల కోసం నిర్దేశించిన గరిష్ట వయోపరిమితిని మరో 10 ఏళ్లపాటు పెంచుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు జీవో జీవో నెంబర్ 86 నుంచి విడుదల చేశారు. ఈ నిర్ణయంతో ఇప్పటి వరకు 34 ఏళ్లుగా ఉన్న గరిష్ట వయోపరిమితి ఇప్పుడు 44 ఏళ్లకు చేరుకుంది. ఈ పెంపు కేవలం ఒక ఏడాదిపాటు అమలులో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పుడు కొత్తగా వచ్చిన జీవో ప్రకారం ఓసీ అభ్యర్థులు 44 ఏళ్ల వరకు ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు. మిగతా కేటగిరిల రిజర్వేషన్ బట్టి వారి వయోపరిమితి పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 ప్రకారం... ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 34 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, నోటిఫికేషన్ల జారీలో జరిగిన ఆలస్యం దృష్ట్యా, అభ్యర్థులు వయసు దాటిపోతున్నామనే ఆందోళనలో ఉన్నారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వ, రాబోయే ఒక ఏడాది కాలంలో ఇచ్చే నోటిఫికేషన్లకు పదేళ్ల వయసు అదనపు సడలింపును ప్రకటించింది. అంటే ఓపెన్ కేటగిరి అభ్యర్థులు

2లో..

## వాట్సాప్ మీసేవలో మరిన్ని జీహెచ్‌ఎంసీ సేవలు

- కొత్తగా అందుబాటులోకి 9 పౌర సేవలు




హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పరీక్షా ఫలితాలతోపాటు పలు సేవలను వాట్సాప్ ద్వారా తెలంగాణ పౌరులు పొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా జీహెచ్‌ఎంసీకి సంబంధించిన పౌర సేవలను కొత్తగా మీసేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలకు మరింత సౌకర్యం, అందుబాటు, పారదర్శకత కల్పించే దిశగా ఈ సేవలను విస్తరించారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో మీసేవ ద్వారా పౌర సేవలను మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం

2లో..

## జిల్లా పోలీసులకు యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్



కొత్తగూడెం (తెలంగాణ వాణి) జిల్లా పోలీసు సిబ్బంది నైపుణ్యాలను మరింత పదునుపెట్టేందుకు వారంరోజుల పాటు నిర్వహించే యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆర్మ్డ్ రిజర్వ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖలో వినియోగించే వివిధ రకాల ఆయుధాలతో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని మొత్తం 1,469 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న పోలీసు సిబ్బంది ఆయుధాల వినియోగంలో మరింత ప్రావీణ్యం సాధించేందుకు ప్రతి ఏడాది ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరిధిలోని హేమచంద్రపురం పోలీస్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ శిక్షణ జరుగుతోంది. విడతల వారీగా జిల్లాలోని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయుధాల వినియోగం, లక్ష్యసాధన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాలను మెరుగుపరుచుకోనున్నారు. ఈ శిక్షణ ద్వారా పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలదని అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# మరింత వేగవంతం చేయండి

- కొనుగోలు నుంచి మిల్లులకు తరలింపు వరకు
- అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రక్రియ పూర్తి చేయాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ మే 19 (తెలంగాణ వాణి)** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్లు, మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓకే మహేశ్వర్ జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు పౌరసరఫరాల డిఎం రజనీకాంత్ సహకార అధికారి రామానుజ చార్యులు డిఆర్డిఓ గీత జిల్లాస్థాయి అధికారులు తహసిల్దార్లు మిల్లర్ల సంఘం నాయకులు ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోయిన పర్స్ దొరికింది అంటూ

## బాధితునికి పోలీస్ సిబ్బంది అందజేత..



తల్లాడ, మే 19 (తెలంగాణ వాణి): పుణ్య పురం గ్రామ నివాసి సంగెపు నాగ రాజు పర్స్ తల్లాడ పట్టణ ప్రాంతంలో బస్ స్టాండ్ సమీపంలో పడిపోవడం జరిగింది, జి మల్లి కార్జున్ అను హోమ్ గార్డ్ కీ ఈ పర్స్ దొరికినందున తల్లాడ పోలీస్ ఆదికారి సమక్షంలో ఈ పర్స్ మరియు వస్తువులు అందించడం జరిగింది. అ పర్స్ నందు ఏ టి యమ్ కార్డ్స్, పాన్ కార్డ్స్, ఆధార్, ఓటర్ ఐ ఢీ కార్డ్స్, కొంత నగదు ఉండడాన్ని గుర్తించి సదరు బాధితునికి అందించినందున పర్స్ పోగొట్టుకున్న బాధితులు పోలీస్ సిబ్బంది జీ, మల్లికార్జున్ దాతృత్వాన్ని అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.

**- పాల వ్యాను ఢీకొని స్పాట్ డెడ్**



**తల్లాడ, మే 19 (తెలంగాణ వాణి)** మండల పరిధిలో మంగాపురం జెర్సీ పాల ఫ్యాక్టరీ దగ్గర పాల వ్యాను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన తల్లాడ మండలం మంగాపురం క్రాస్ రోడ్ వద్ద సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది... తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తంబళ్ల రాము(35) వారి ద్విచక్ర వాహనంపై వైరా నుంచి రెడ్డిగూడెం గ్రామ వైపు వస్తుండగా,పాల వ్యాను తల్లాడ నుంచి మంగాపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న జెర్సీ పాల ఫ్యాక్టరీ వైపు వస్తుంది. రెండు వాహనాలు అతివేగంతో రావడం ఒక్కసారిగా పాల వ్యాను జెర్సీ పాల ఫ్యాక్టరీ వైపు యూటర్న్ తీసుకోగా అటు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గమనించని పాల వ్యాను ద్విచక్ర వాహనదారుడునీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది దీంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పాల వ్యాను అతివేగం ఏలాంటి సిగ్నల్ లేకుండా యూటర్న్ తీసుకోవడం ఈ మృతికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు.. స్థానికులు వాపోతున్నారు.

# అనాలోచిత నిర్ణయాలు ఆపి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్**




కొత్తగూడెం (తెలంగాణ వాణి) కొత్తగూడెం లో మంగళవారం జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ రెండవ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ. విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్మెంట్ అన్న సంగతి అధికారులు మరచి వేసవి సెలవుల్లో బడిబాట ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. నిర్వహిస్తే.. సంపాధిత సెలవులు ఇవ్వాలన్న సంగతి అధికారులకు తెలియదా... అని అన్నారు, అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ తొంబైఎనిమిది శాతం టీచర్లు సెన్సెస్ లో పాల్గొంటున్నారన్నారు. రెండు శాతం టీచర్సతో బడిబాట ఏవిధంగా విజవతం అవుతుందని అన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బట్టు చందర్ మాట్లాడుతూ...సర్వేకు మందు సి.ఎం ఎస్జీటీలు సర్వేచేస్తే.. పదివేల రూపాలు ఇస్తానని చెప్పి సర్వే చేయించుకొని ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. అంతేగాక ఇవాళ, రేపు ఇస్తామని అన్ని అబద్దాలు అడుచున్నారని ఎద్దేవ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హేచ్. వెంకటరమణ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డి.ఏ, పి.ఆర్.సి, ఇస్తామని, సిపి.స్ రద్దుచేసి ఓ.పి.ఎస్ అమలు చేస్తామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆరోపించారు. అనంతరం ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్ మాట్లాడుతూ... నూతన విద్యా విధానం పేరుతో గ్రామంలో ఉన్న పాఠశాలలు ను తీసివేసి ప్రతీ నియోజకవర్గానికి ఒక పెద్ద పాఠశాలను నిర్మించి విద్యాబోధన చేపడుతామని చెప్పి, గ్రామాల్లోని పేద విద్యార్థులకు విద్యాను దూరం చేయసే కార్యక్రమాన్ని ఏస్.టి.యు పూర్తిగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలకు, కార్యక్రమాలకు డబ్బులు దండిగా ఖర్చుచేస్తున్నారని, కానీ, తమ వద్ద పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాలు తమ జీవిత చివరి దశలో అప్పులు, అనారోగ్యాలతో తమకు రావలసిన బాకాయిలను ప్రభుత్వం ఇవ్వక పోవడంవల్ల వందల సంఖ్యలో చనిపోతున్నా, గౌరవ కోర్టులు కూడా ప్రభుత్వాన్ని నిలదీసిన, కానీ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టు తమకు పట్టనట్టువ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఈ పాపం ప్రభుత్వానికి తప్పక తగులుతుందని,అదేవిధంగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు పేపెండింగ్ డి.ఏ.లు ముందు ఇచ్చి, అరవైశాతం తో పి.ఆర్.సి.ఇవ్వాలన్నారు. పెండింగ్ బిల్లులు అన్ని నిర్దిష్ట కాలపరిమితి తో ఇవ్వాలని కోరారు. అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులకు జూన్ నెలలో ప్రమోషన్స్ ఇవ్వాలని,అదేవిధంగా రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్స్ చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి జిల్లాలోనే ఎస్.సి.సి పేపర్ వాల్యువేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యాకమిషన్ సూచిస్తున్న అనాలోచిత నిర్ణయాలను ఆపివేసి మేధావులతో చర్చించి అందరికి ఆమోదయోగ్య నిర్ణయాలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతనలేదని వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎండి.లాల్ మహమ్మద్, ప్రధానకార్యదర్శి వెంకట రమణ, బండి.సుబ్బారావు, బట్టు.చందర్, శంకర్,సుధాకర్, శ్రీను, వెంకట్, జ్యోతిరాని, కౌసర్ మరియూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన నాయి బ్రాహ్మణ విద్యార్థులకు వారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



చర్ల, మే 19 (తెలంగాణ వాణి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 2026, 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైన నాయి బ్రాహ్మణ విద్యార్థులకు చర్ల మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర నాయకులు మాధవరావు చేతుల మీదుగా, మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శాలువాలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ సలహాదారుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రమణ, మండల కోశాధికారులు చక్రవర్తి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంబాబు, ఫిలిప్స్, ప్రసాదు, రమేష్, గౌరయ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## కలివేరు లో 'ఆదికర్మ యోగి' కార్యక్రమంలో నిర్వహించిన పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలు



**చర్ల, మే 19 (తెలంగాణ వాణి)** చర్ల మండల పరిధిలో ఉన్న కలివేరు గ్రామపంచాయతీలో ఈరోజు 'ఆదికర్మ యోగి' కార్యక్రమంలో భాగంగా పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు.
అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాభివృద్ధికి పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.తదుపరి గ్రామంలోని ప్రతి వార్డును సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజల నుండి స్వయంగా తెలుసుకుని వాటిని ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలివేరు గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ పెద్దలు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అసైన్డ్ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి...

**- జింక శ్రీధర్**




**రాజన్న సిరిసిల్ల,మే 19 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన సేన ఆర్గనైజేషన్ మరియు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో దళిత,గిరిజన నిరుపేద అర్హులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, ముష్టిపల్లిలోని సర్వే నంబర్ 51లో సుమారుగా రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదుపై అధికారులు చేసిన విచారణను ప్రజలకు తెలుపాలని కోరారు.అలాగే తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిరిసిల్ల – సిద్దిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి స్థానికేతరులైన సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయి ఉండడం 1977 చట్టం ప్రకారం నిబంధనలకు వ్యతిరేకమని అన్నారు. అసైన్డ్ భూమి స్థానిక దళిత,గిరిజన,నిరుపేద అర్హులకు ప్రభుత్వం అందించాలని చట్టాలు సూచిస్తున్నప్పటికీ చట్ట వ్యతిరేకంగా స్థానికేతరులు అసైన్డ్ భూమిని ఆక్రమించడంపై అధికారులు విచారణ జరిపి దళిత,గిరిజన అర్హులైన నిరుపేద ప్రజలకు అందించాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, బహుజన సేన గౌరవ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్, యంగ్ మ్యాన్ అంబేద్కర్ రిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమండ్ల శ్రీకాంత్, పడిగె మహేష్, సిరిగిరి రాము, సుంకపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఆర్‌జేసీ--2026లో 18వ ర్యాంకు సాధించిన చర్ల విద్యార్థిని బీ.మాధురీ



చర్ల, మే 19 (తెలంగాణ వాణి) చర్లలోని గురుదేవ్ విద్యాలయం విద్యార్థిని, బి. సంపత్ గారి కుమార్తె బి. మాధురి టీజీ ఆర్‌జేసీ--2026 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మాధురి సాధించిన ఈ అద్భుత విజయంతో గురుదేవ్ విద్యాలయానికే కాకుండా చర్ల ప్రాంతానికీ గర్వకారణంగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు మాధురికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను కూడా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## చీమలపాడులో "జన్ భాగిదారి"

# హెల్త్ క్యాంప్ విజయవంతం



**చర్ల, మే 19 (తెలంగాణ వాణి)** "జన్ భాగిదారి – సబ్సే దూర్, సబ్సే పెహ్లే" కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో పీయం-జన్ మన్ ఉ డీఏ-జేజీయూఏ పథకాల కింద ఈరోజు చీమలపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.
**ముఖ్యాంశాలు:** 1. గిరిజనులకు సికిల్ సెల్ ఎనీమియా, బీపీ , షుగర్, టీబీ వ్యాధులకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 2. తలసేమియా, అసంక్రమిత వ్యాధులు – ఎన్సీడీయస్, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. 3. వైద్య సిబ్బంది గిరిజనులకు వ్యాధుల నివారణపై తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్ చర్ల మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆశయం మేరకు అందరికంటే దూరంగా ఉన్న గిరిజనులకు అందరికంటే ముందు ఆరోగ్య సేవలు అందించడమే ఈ క్యాంప్ లక్ష్యం అని తెలిపారు. మే 25 వరకు గుర్తించిన అన్ని గిరిజన గ్రామాల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి , హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్,ల్యాబ్ టెక్నీషన్ గోపి,హెల్త్ అసిస్టెంట్ హేమావతి, ధర్మారావు,సౌజన్య , ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐఓసీ లారీ ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్ల సమస్యకు పరిష్కారం.

**- యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ రషీద్ చర్చలు సఫలం**




**పెద్దపల్లి :మే, 19 (తెలంగాణ వాణి ప్రతినిధి )** ఐఓసీ లారీ ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్లు గత ఐదు సంవత్సరాలుగా జీతాలు పెరగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేని పరిస్థితిలో ఉన్న కార్మికుల సమస్యను గుర్తించిన యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ రషీద్ యాజమాన్యంతో చర్చలు జరిపారు.కార్మికుల తరఫున సమస్యను బలంగా ప్రతిపాదించిన నేపథ్యంలో, కేవలం రెండు నుంచి మూడు రోజుల వ్యవధిలోనే యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంది. డ్రైవర్లు, క్లీనర్ల జీతభత్యాల్లో రూ.2000 పెంపు చేస్తున్నట్లు ప్రకటించింది.గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జీతాల సమస్యకు ఈ నిర్ణయం తాత్కాలికమైనా గణనీయమైన ఉపశమనంగా మారిందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. తమ సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ రషీద్‌కు డ్రైవర్లు, క్లీనర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయంతో ఐఓసీ ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్లలో కొంత ఊరట నెలకొంది.

## అసమానతలు లేని సమాజం కోసం
# పోరాటాలు చేయాలి

- అప్పుడే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జె రమేష్



కొత్తగూడెం (తెలంగాణ వాణి) అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేయడమే పుచ్చలపల్లి సుందరయ్య గారికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జె రమేష్ పిలుపునిచ్చారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేద, ధనికుల మధ్య తేడా, అంటరానితనం, స్త్రీ, పురుషుల మధ్య అసమానతల్లేకుండా సమాజం ఉండాలని సుందరయ్య భావించారని గుర్తు చేశారు. ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనీ, అందరికీ విద్యావైద్యం ఉచితంగా అందాలనీ, పేద, ధనిక వ్యత్యాసం లేకుండా ఉండాలని సుందరయ్య కోరుకున్నారని చెప్పారు. ప్రతి మనిషికీ పనిచేసే హక్కుండాలన్నారు. వాటికోసం ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ దేశంలో కొద్ది మంది చేతుల్లో సంపద పోగవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భూస్వాముల చేతుల్లో, కార్పొరేట్ సంస్థల చేతుల్లో సంపద ఉంటున్నదని వివరించారు. ఈ దేశంలో ఒక్క శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద, 10 శాతం సంపన్నుల చేతుల్లో 90 శాతం సంపద పోగయ్యిందని అన్నారు. అట్టడుగున ఉన్న 50 శాతం పేదల చేతుల్లో మూడు శాతం సంపద ఉందన్నారు. అందుకే దేశంలో పేదరికం, దరిద్రం ఉన్నదని చెప్పారు. ఈ భూమిపై అందరికీ సమాన హక్కు ఉంటుందనీ భూపంపిణీ జరగాలన సుందరయ్య ఆకాంక్షించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆయన నాయకత్వం వహించారని గుర్తు చేశారు. బాంచన్ దొర నీ కాల్మొక్తా అని అన్న పేదల చేతులతో బందూకులు పట్టించి తిరుగుబాటు చేసి భూస్వాములు, రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఉందని చెప్పారు. మూడు వేల గ్రామాలను విముక్తి చేసి ప్రజారాజ్యాలను ఏర్పాటు చేశారనీ, భూమిని పేదలకు పంచారని అన్నారు. వెట్టిచాకిరీని రద్దు చేశారని చెప్పారు. దేశంలో భూసంస్కరణల చట్టాన్ని సాధించారని వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో దేశంలోని ప్రజలంతా తిరుగుబాటు చేస్తారనీ, సోషలిస్టు వ్యవస్థ వస్తుందని ఆనాటి పాలకులు భావించారని అన్నారు. భారత సైన్యం, రజాకార్లు కలిసి తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణచివేశారని చెప్పారు. ఈనాటికీ సుందరయ్య అందరికీ ఆదర్శమన్నారు. సామాజిక న్యాయం కోసం, వర్గదోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. ఆయన మార్గంలోనే సీపీఎం ప్రజల తరపున పోరాటాలను నిర్మిస్తుందన్నారు. దోపిడీ లేని సమాజం కోసం పోరాటంలో పాల్గొని తమ హక్కుల సాధనకై కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు నాయకులు నందిపాటి రమేష్ సూరం ఐలయ్య ఆలేటి శ్రీనివాస్ వై వెంకటేశ్వరరావు గడల నరసింహారావు ఎమ్మెస్ ప్రకాష్ రాజారావు రమేష్ బాబు నాగక్రిష్ణ బాలకృష్ణ రాములు రఘు నాగదుర్గ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్‌ను కలిసిన బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ సుప్రజ

**పోరుమామిళ్ల** రైతు శ్రేయస్సు కోసం మరింత కృషి చేయాలని నాగేంద్ర మాధవ్ పిలుపు సుప్రజ పనితీరుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రశంసల జల్లు?పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా కడప నగరానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్ ని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.?ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె నాగేంద్ర మాధవ్ గారికి వివరించారు.?రైతు శ్రేయస్సే ముఖ్యం : పీవీ నాగేంద్ర మాధవ్?సుప్రజ గారి వివరణపై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆమె పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా, రైతు శ్రేయస్సు కోసం భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ, ఇంకా బాగా పనిచేయాలని ఆమెకు దిశానిర్దేశం చేశారు. చైర్‌పర్సన్‌గా రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు."రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. సుప్రజ బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి."? పీవీ నాగేంద్ర మాధవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు?ఈ సమావేశంలో పలువురు బీజేపీ ముఖ్య నేతలు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురం జోరుగా మట్టి తోలకలు

- చెరువును తవ్వి నల్లమట్టి తరలింపు
- కన్నెత్తి చూడని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు

**గోకవరం** మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా వెంకటాపురం చెరువు నల్ల మట్టి తరలిస్తున్నారు . జెసిపిలతో చెరువుని తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. గత రెండు నెలలుగా అక్రమ మట్టి తరలింపులు జరుగుతున్నాయి. ఇంత అక్రమ మట్టి తరలించిపోతున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కోస మెరుపు. తూతూ మంత్రంగా పరిమిషన్ లు తీసుకొని అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి అమ్ముకుంటున్నారు. అక్రమంగా లక్షలు మట్టి అమ్ముకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడం గమనహారం. అక్రమ మట్టి తరలింపులు ఎనకాల బడా బాబులు హస్తం ఉన్నట్లు కూడా ప్రసారం జోరుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి మాఫియా రెచ్చిపోతుందని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. చెరువును చూస్తే అక్రమార్కులు కన్నేసి రైతుల పేరు మీద తూత్ మంత్రంగా పర్మిషన్ తెచ్చుకొని అక్రమంగా మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికార పార్టీ యంత్రాంగం మాట పక్కన పెడితే ప్రతిపక్షం కూడా నోరు ఎత్తకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారుల స్పందించి వెంకటాపురం చెరువు తవ్వి అక్రమంగా నల్ల మట్టి తరలిస్తున్న వారు పైన చర్యలు తీసుకుని అక్రమ మట్టి అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు

## విద్యార్థుల భద్రతకు తుగ్గలి ఎస్సై చొరవ

- రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు




**తుగ్గలి** విద్యార్థుల భద్రత దృష్ట్యా తుగ్గలి ఎస్సై నరేష్ స్థానిక ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. మంగళవారం రోజున మంత్రాలయం?గుత్తి ప్రధాన రహదారిపై వాహనాల వేగ నియంత్రణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో స్పీట్ బ్రేకర్లను వేయించారు. పాఠశాల సమీపంలో వాహనాలు అతివేగంగా వెళ్లకుండా ప్రమాదాలను నివారించడానికి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తుగ్గలి ఎస్సై నరేష్ తెలియజేశారు. మంగళవారం ఎస్సై నరేష్ స్వయంగా పర్యవేక్షిస్తూ రోడ్ రోలర్ సహాయంతో తారు మిశ్రమాన్ని ఉపయోగించి స్పీడ్ బ్రేకర్లు వేయించారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. వాహనదారులు వేగాన్ని తగ్గించి వెళ్లడం ద్వారా, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తుగ్గలి ఎస్సై నరేష్ తెలియజేశారు. తుగ్గలి ఎస్సై నరేష్ ప్రత్యేక చొరవ చూపించి ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయించడం ద్వారా పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారంలో
# గుర్తింపు సంఘం విఫలం

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న ఏఐటీయూసీ - ఐ.ఎన్.టి.యు.సి నేత రజాక్



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) కార్మికుల సమస్యల పరిష్కారం చేయడంలో గుర్తింపు సంఘమైన ఏ ఐ టి సి ఘోరంగా విఫలమైందని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎండి రజాక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కార్మికులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సింగరేణిలో ఏఐటీయూసీ గెలిచిన తర్వాత సింగరేణి యాజమాన్యం కార్మిక వర్గానికి నష్టం జరిగే ఎటువంటి సర్క్యులర్ వచ్చినప్పటికీ గుర్తింపు సంఘం యాజమాన్యంతో మాట్లాడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని, అయినా ఆ నాయకులు కేవలం వాళ్ల అస్తిత్వం కోసం మాత్రమే కార్మికులను మభ్యపెడుతున్నారని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మండిపడ్డారు. సింగరేణి సంస్థలో గతంలో ఎన్నడు లేని విధంగా సుదీర్ఘకాలంగా అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేసినటువంటి ఉద్యోగులను వాళ్ల సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ గా అదే ఏరియాలో సర్దుబాటు చేసే ప్రక్రియ ఉండేదని , ఇప్పుడు యాజమాన్యం కార్మిక వర్గానికి నష్టం చేకూరే విధంగా వివిధ ఏరియాలను కలిపి సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్స్ నియామకం చేపట్టడం వల్ల ఏరియాలో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. అదేవిధంగా గతంలో సరిగ్గా విధులకు హాజరుకాని ఉద్యోగులను , వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించి విధులకు హాజరయ్యే విధంగా చూసేవారని , కానీ ఇప్పుడు ఎలాంటి కౌన్సిలింగ్ లేకుండా విధులకు హాజరుకాని ఉద్యోగులకు 150 మాస్టర్లు ఉండాలని నిబంధనల సర్క్యులర్ రావడం , మాస్టర్లు పూర్తికాని ఉద్యోగుల ఇంక్రిమెంట్ కోత విధానం లాంటి కార్మికులకు నష్టం జరిగే విధానాలను యాజమాన్యం ప్రవేశపెట్టినప్పటికీ చోద్యం చూస్తున్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు అని మాట్లాడారు. కార్మిక వర్గం గుర్తింపు సంఘం చేసే ప్రతి పనిని గమనిస్తుందని భవిష్యత్తులో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి యూనియన్ నాయకులకు కార్మిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి మెడికల్ బోర్డు నిర్వహణ , సింగరేణిలో నూతన బొగ్గు గనులు , సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి మారు పేర్లు సమస్య పరిష్కరిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ 21 వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- డివిజన్ల వారీగా నూతన కమిటీలు - రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి - టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు






సుజాతనగర్ (తెలంగాణ వాణి) కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 21 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు డివిజన్ కమిటీలను ఎన్నుకునే దానిలో భాగంగా 21 డివిజన్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శినాగాసీతారాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ , కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను , ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమం,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ , పార్టీ పటిష్ట నిర్మాణం కొరకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని,కమిటీ సభ్యులు క్రమశిక్షణతో మెలుగుతూ పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, 28వ డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మీ,కాంగ్రెస్ 25వ డివిజన్ కార్పొరేటర్ కే కే,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళి,బత్తుల కేశవరావు,బత్తుల వీరయ్య మరియు 21వ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ద్వారా శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి పర్యవేక్షణలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ ద్వారా నిర్వహించిన వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మంగళవారం ఈ శిక్షణలో పాల్గొన్న యువతకు ఉద్యోగ నియామకాల పత్రాలు అందజేయడం జరిగింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని సింధురి మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ సంస్థలో నెలకు రూ.28 వేల జీతంతో ఉద్యోగాలు పొందిన టి. వంశీకృష్ణ, బి. కార్తీక్ అనే యువకులకు కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం. శాలేం రాజు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. శిక్షణ కొరకు నమోదు చేసుకున్న అభ్యర్థులను సింగరేణి సంస్థ తమ స్వంత ఖర్చులతో శిక్షణ కేంద్రాలకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో డ్రైవాల్ అండ్ ఫాల్స్ సీలింగ్, వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్, ఆటోమొబైల్ అండ్ టూ వీలర్, హోటల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్, ఆర్‌ఏసీ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం, స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్ మరియు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కూడా అందించబడిందని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనలో సహకారంఅందించబడినట్లు పేర్కొన్నారు. జి.ఎం.ఆర్ వరలక్ష్మి సెంటర్ ద్వారా శిక్షణ పొందిన పలువురు యువత ఇప్పటికే ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించడం హర్షనీయమన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉపాధి ప్రధాన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి యువతకు తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన యువకులు తమకు శిక్షణతో పాటు అన్ని విధాల సహకారం అందించిన సింగరేణి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం. శాలేం రాజు , ఎస్.ఓ టు జి.ఎం కోటి రెడ్డి , పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , వీటీసీ మేనేజర్ లక్ష్మణ్ , ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

- హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జర్నలిస్టులకు తీరని అన్యాయం
- రాష్ట్ర క్యాబినెట్ లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి
- టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన



**ఖమ్మం మే 19 (తెలంగాణ వాణి)** జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్థూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కొత్త విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు.

## పాత పద్ధతిలోనే అర్హులందరికీ
# అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**- తొలుత కమిటీ సభ్యులకు, జిల్లాకు 4 కార్డులు ఇస్తామంటే తిరస్కరించిన కమిటీ.**

**-ఎమ్ పానల్ లో ఉన్న పత్రికల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టు కు కార్డులు ఇవ్వాలని కమిటీ తీర్మానం**



కొత్తగూడెం మే 19 (తెలంగాణ వాణి) ప్రభుత్వ కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని భద్రాద్రి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. పెద్ద పత్రికల విషయంలో నిబంధన ప్రకారం ఈరోజు అక్రిడేషన్ కమిటీ సభ్యులతో పాటు నాలుగు కార్డులు అందిస్తామని డి పి ఆర్ ఓ ప్రస్తావన తీగ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తిరస్కరించారు. తమకు కార్డు ప్రస్తుతం అవసరం లేదని జిల్లాలోని మండలాల రిపోర్టర్లకు కార్డు నందించినప్పుడే తాము కూడా తీసుకుంటామని స్పష్టం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రభుత్వం నిబంధన ప్రకారం పెద్ద పత్రికలు తొలుత నాలుగు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. తమ జిల్లా వ్యాప్తంగా మండలాల్లో చిన్నప్పుడే ఆ నాలుగు కార్డులు కూడా తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు. ఎం పానల్లో ఉన్న ప్రతి పత్రికకు ఎలక్ట్రానిక్ ఛానల్లకు, కేబుల్ ఛానల్కు సైతం కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు పట్టుబట్టారు. దీని పట్ల స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఏ రిపోర్టర్కును అన్యాయం జరగకుండా చూస్తామని మీకు సంబంధించిన డిమాండ్లు ఏమైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పెద్దపత్రికలకు జిల్లా కేంద్రంలో, కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా కు జిల్లాలో 9 కార్డులు, కేబుల్ చానళ్లకు కూడా డిస్ట్రిక్ట్ కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్ కు అందించారు. తీర్మాన కాపీని స్వీకరించిన కలెక్టర్ ఐ ఎన్ పి ఆర్ కమిషనర్ తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి వి. రమణారెడ్డి, వట్టి కొండ రవి, ఎం ఏ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, ప్రశాంత్, ఆర్టీసీ అధికారి వైఎన్ రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## లలితాదేవి మృతికి నివాళులర్పించిన
# కాంగ్రెస్ నేత "కోనేరు చిన్ని"



కొత్తగూడెం (తెలంగాణ వాణి) స్వర్గీయ తాండ్ర లలితా దేవి మృతికి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) నివాళులర్పించారు. స్వర్గీయనారాయణరావు సతీమణి, టి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత వెంకటేశ్వరరావు మాతృమూర్తి లలితాదేవి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ములకలపల్లి మండల పరిధిలోని పొగళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు లలితా దేవి మృతికి కోనేరు చిన్ని నివాళులు అర్పించడమే కాకుండా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కోనేరు చిన్ని వెంట కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్లు రావి రాంబాబు తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం
# కళాకారులంతా ఐక్యం కావాలి

- మే 25, 26తేదీల్లో హైద్రాబాద్లో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలు
- ఐదు వేల మంది కళాకారులతో భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలి
- ఘనంగా ప్రజానాట్య మండలి మహాసభలు, ఇప్టా ఆవిర్భావ ఉత్సవాలు
- ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు



కొత్తగూడెం మే 19 (తెలంగాణ వాణి) ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం కళాకారులంతా ఐక్యం కావాలని, కళల ద్వారా ప్రజల్లో అభ్యుదయ భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్య మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'లో 4వ రాష్ట్ర మహాసభల ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ సంస్కృతిని దెబ్బతీసే మనువాద ఫాసిస్టు భావజాలాన్ని ఓడిద్దాం అనే నినాదంతో ఈ మహాసభలు జరుగుతున్నాయని, ప్రజా కళాకారులు సమాజాన్ని చైతన్యపరిచే కర్తవ్యాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మే 25, 26 తేదీల్లో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయని ఆయన వెల్లడించారు. మే 25న ఇప్టా 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుండి నారాయణగూడా మార్వెల్ ఫంక్షన్ హాల్ వరకు ఐదు వేల మంది కళాకారులతో నిర్వహించే భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 26న హిమాయత్ నగర్ లోని తేరా ఫంథ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరగబోయే ప్రజానాట్య మండలి మహాసభలు, ఇప్టా ఆవిర్భావ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, సిపిఐ నాయకులు ఈటి నరసింహ, చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు శనిగారపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు మేదిని లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు కటకం కొమరయ్య దార్ల లక్ష్మి, జిల్లా కోశాధికారి రామదుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కె నగర్ పంచాయతిలో
# పాలకవర్గంలో కుమ్ములాట

**- పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు నిలుపుదల - అధికారులకు విజ్ఞప్తి చేసిన ఫలితం శూన్యం**







కొత్తగూడెం (తెలంగాణ వాణి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అంతర్భాగంగా ఉన్న చుంచుపల్లి మండల పరిధిలోని నరగొండకర్నగర్( ఎన్ కె నగర్) గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. వేతనాలు రాకపోవడంతో ఆందోళన చెందిన పారిశుధ్య కార్మికులు ఇది ఏమిటని ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. గత రెండు నెలలుగా ఎన్. కె నగర్ పంచాయతి సర్పంచ్ ఇతర అధికారులు వేతనాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన దిగారు. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లక్ష్మి, ఆమె కుమారుడు సంపత్ లు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండా అడ్డుపడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గత రెండు నెలలుగా జీతాలు అందక కార్మికుల ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్ కె నగర్ పంచాయతీలోని సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య కుమ్ములాటల వల్ల గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామస్తుల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప సర్పంచ్, వారి తనయుడు సహకరించడం లేదని జిల్లా పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారికి పారిశుద్ధ్య కార్మికులు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతోందని కార్మిక వర్గం ఆందోళన చెందుతుంది.

## పెన్షన్ లబ్ధిదారులు, ఆధార్ తో
# పేర్లు నమోదు చేసుకోవాలి..

**తల్లాడ పంచాయతి కార్యదర్శి ఆర్ శ్రీ హరికృష్ణ.**





తల్లాడ,మే 19 (వాణి తెలంగాణ): పెన్షన్ లబ్ధిదారులు, ఆధార్ తో పేర్లు నమోదు చేసుకోవాలని తల్లాడ పంచాయతి కార్యదర్శి ఆర్ శ్రీ హరికృష్ణ అన్నారు. మంగళవారం కార్యదర్శి విలేకరులతో మాట్లాడుతూ. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోనిఆసరా, వికలాంగుల, పెన్షన్ లబ్ధిదారులు, ఆధార్ కార్డు తీసుకుని, గ్రామపంచాయతీ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని, ఈవో ఆర్ శ్రీ హరికృష్ణసూచించారు, ప్రభుత్వ పెన్షన్లు పొందేవారు తమ ఆధార్ కార్డులు తీసుకొని, గ్రామపంచాయతీ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని, ఈ ప్రక్రియ ఈ నెల 15 నుండి, జూన్ నెల 5 వరకు నిర్వహిస్తామన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైతే గ్రామ పంచాయతీ కార్యాలయానికి రాలేని వారు తమకు సమాచారం అందిస్తే ఇంటి వద్దకే వచ్చి నిర్ధారణ చేసుకుంటామన్నారు, ఆధార్ కార్డ్ వెరిఫికేషన్ చేయించుకోని వారి పెన్షన్లు నిలిపివేయబడతాయన్నారు. ఇట్టి విషయాన్ని గమనించి పెన్షన్ దారులు సహకరించాలని కోరారు.

## ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై
# కూడా దృష్టి సారించాలి...

**- నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు**

**- విద్యార్థులు,యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల,మే 19 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 23వ తేదీ



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు,అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు.?

విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు.

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు.పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని, యువత స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య,ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

**- విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి - ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు**



**రాజన్న సిరిసిల్ల** నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



**రుద్రవరం** మండల కేంద్రం రుద్రవరంలో మంగళవారం 'బడి పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుపేటలో విద్యార్థుల చేరికలపై ఉపాధ్యాయులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ... "5 సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బడి వయసు పిల్లలెవరూ బడికి దూరం కాకూడదని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు డిజిటల్ బోధన వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్‌కు దీటుగా లభిస్తున్న ఈ నాణ్యమైన విద్యను తల్లిదండ్రులంతా సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవీణ, ఎంపీడీఓ ఎన్. భాగ్యలక్ష్మి, ఎంఈఓ-ఎ ఎం. వెంకటస్వామి రెడ్డి, ఎంఈఓ-ఎఎ ఎన్. లక్ష్మి, హెచ్‌ఎం ఎన్. వెంకటరమణ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమం

**చాగలమర్రి** చాగలమర్రిలోని గుంత పాలెం వీధి నందు పి ఆర్ టి యు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల వారి ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారికి ఉచితంగా ఆంగ్ల విద్యా , ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాంలు, మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం వంటి వాటి గురించి తెలియజేస్తూ పిల్లల పేర్లు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి న్యామతుల్లా, పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ బి రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు మస్తాన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## రుద్రవరంలో నేడు మెడికల్ షాపుల బంద్!



**రుద్రవరం.**ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నేడు (మే 20) నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రుద్రవరం మండలంలోని మెడికల్ షాపుల యజమానులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, అలాగే నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మండల మెడికల్ షాపుల యజమానులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగ శేషయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు టంగుటూరు శ్రీను, గుండా వీరయ్య, పెరుమాళ్ళ వెంకట సుబ్రమణ్యం, రాచమడుగు సతీష్, ఎంద్రపల్లి ప్రభాకర్, పవన్ తదితర మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా రోగులకు కలిగే అసౌకర్యానికి తాము విచారిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

### పాఠంశెట్టి సూర్యచంద్రపై
## చట్టపరమైన చర్యలు చేపట్టాలి

**- దళిత నాయకుడి పై దాడి చేసిన పాఠంశెట్టిని అరెస్టు చేయాలి**

**- దళిత నాయకులు ,మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్**



**గోకవరం** టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పర్యటన భాగంగా బూరుగుపూడిలో దళిత నాయకుడు మురా సత్తిబాబు ప్రసారం చేస్తుండగా ఓర్వలేని పాఠం శెట్టి సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడని, చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించాడని అందుకు పాఠంశెట్టిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని దళిత నాయకులు, గోకవరం మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయం నందు భరత్ మీడియా సమావేశం నిర్వహించి, పాఠం శెట్టి ఆగడాలను ఎండగట్టారు. అగ్రకుల అహంకారానికి ఇది పరాకాష్టని, రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని భరత్ అన్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం అయితే జగ్గంపేట సస్యశ్యామలంగా మారుతుందని , అందుకునే పాఠం శెట్టి ఓర్వలేక టిడిపిని, స్థానిక ఎమ్మెల్యేను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించడం జరిగిందన్నారు. నిందితుడు పాఠంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలని,బాధితుడికి రక్షణ మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందేలా చూడాలని భరత్ డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయని భరత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పిట్ట అరుణ్ కుమార్, పల్ల నరేష్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను,మోటపర్తి ఆనంద్,ఆకాశపు కిరణ్, కొల్లపు చంటి, గునిపే భాను, కడుగుల వెంకటరమణ, ఉల్లి బంగారయ్య,నరిసెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంగా ఇల్లు కూల్చివేస్తున్నారు

**సికింద్రాబాద్** ఎటువంటి అనుమతులు ఇంటిని కూల్చి వేస్తూ తమ భద్రతకు, ప్రాణాలకు హాని కలిగిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సీతాఫల్ మండి, శ్రీనివాస్ నగర్ కాలానికి చెందిన తల్లి కూతుర్లు ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేసారు. శ్రీనివాస్ నగర్ కు చెందిన పద్మావతి కూతురు ఐశ్వర్య మాట్లాడుతూ తన తాతగారికి చెందిన స్థలం ఇది అని 2009లో వారు చనిపోయారని తెలిపారు. ఐతే అందులో 120గజాలు తన బాబాయి గిఫ్ట్ డీడ్ చేసుకున్నాడని దానిని డిస్మిస్ చేయాలని కోర్టులో దావా వేయడం జరిగిందన్నారు. కోర్టులో కేసు నడుస్తుండగానే సురేందర్ అనే వ్యక్తి ఆ స్థలాన్ని కొనుక్కోవడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న విషయం తెలిసి కూడా కొన్న నేపథ్యంలో సురేందర్ ను కూడా ఇందులో నిందితుడిగా పిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఇంటి నెంబర్ కు బై నెంబర్ కలిపి కోర్టును సైతం తప్పు దారి పట్టించి ఇంట్లోకి ప్రవేశించే హక్కును పొందడం జరిగిందని తెలిపారు. గత కొన్ని రోజులుగా ఇట్టి ఇంటిని కూల్చి వేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి ఇంటిని కూల్చివేస్తే రెండు ఇళ్ల స్లాబ్ ఒకే పిల్లర్ పైన ఉండడంతో తమ ఇళ్లు కూడా పూర్తిగా కూలిపోతుందని వాపోయారు. నాలుగు రోజుల క్రితం కూల్చే ప్రయత్నాన్ని తాము అడ్డుకోవడం జరిగిందని, ఈ రోజు ఏకంగా జేసీబీ తో రావడమే కాకుండా పెద్ద గ్యాంగ్ తో వచ్చి తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని వివరించారు. చట్టాలను అతిక్రమించి ప్రవర్తిస్తున్న ఇట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని తమకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

### ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో
## గరిష్ఠ వయోపరిమితి పెంపు

**హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గరిష్ఠ వయోపరిమితిని ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. గరిష్ఠ వయోపరిమితి 44 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఏడాది పాటు అమల్లోకి ఉంటాయని జీవోలో పేర్కొంది. పోలీసు తదితర యూనిఫామ్ సర్వీస్ లకు సడలింపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గరిష్ఠ వయోపరిమితిని పదేళ్ల పాటు సడలించారు. ఆ తర్వాత మరో రెండేళ్లు పొడిగించారు. ఆ గడువు కూడా ముగియడంతో నిరుద్యోగుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం మరో ఏడాది పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

## క్రమశిక్షణ, కృషితోనే విజయం సాధ్యం..

**- పట్టా ప్రదానోత్సవంలో ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్‌తో మెరిసిన శ్రీపురం సన్విత...?**



**రేణిగుంట**స్థానిక సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విద్యార్థుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో బీటెక్ సి.ఎస్.ఈ విభాగంలో ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సన్విత తన పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా సన్విత మాట్లాడుతూ, పట్టుదల మరియు నిరంతర శ్రమ ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని, తన విజయానికి క్రమశిక్షణే పునాది అని ఉద్వేగంగా పేర్కొన్నారు.?అత్యుత్తమ ప్రతిభపై సర్వత్రా ప్రశంసలు:సన్విత చిన్నతనం నుంచే పుస్తకాలే ప్రపంచంగా చదువులో విశేష ప్రతిభ కనబరిచేవారు. నిరంతర శ్రమ, అంకితభావంతో నేడు ఇంజనీరింగ్‌లో అత్యున్నతమైన 'డిస్టింక్షన్' సాధించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆమె సాధించిన ఈ ఘనత పట్ల కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. సాంకేతిక రంగంపై ఆమెకున్న పట్టు భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగంలో ఆమెను ఉన్నత స్థానంలో నిలబెడుతుందని అధ్యాపకులు ఆకాంక్షించారు.?కళాశాల యాజమాన్యానికి, గురువులకు కృతజ్ఞతలు:తమ కుమార్తె అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు రెవెరెండ్ సతీష్ మరియు శాలిని హర్షం వ్యక్తం చేశారు. సన్వితను ఇంతటి ప్రతిభావంతురాలిగా తీర్చిదిద్దిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కు మరియు లెక్చరర్లకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అధ్యాపక బృందం అందించిన నాణ్యమైన విద్యాబోధన, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం వల్లే సన్విత ఈ స్థాయికి చేరుకుందని వారు కొనియాడారు.?కుటుంబంలో పండుగ వాతావరణం: శ్రీపురం సన్విత ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. అక్క సుమన్విత, అత్త సలోమి, నేహా మరియు నానమ్మ శారద ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో సన్విత మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పట్టా ప్రదానోత్సవం సన్విత జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు.

## విజయలక్ష్మి లాడ్జ్ సీజ్

**జగిత్యాల** ధర్మపురి లోని విజయలక్ష్మి గెస్ట్ హౌస్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సీజ్ చేసారు. ఈనెల 3న కరీంనగర్ పిఎంజే జ్యువెలరీ షాప్ చోరికి పాల్పడిన ఐదుగురు నిందితులు విజయలక్ష్మి లాడ్జి లోనే బస చేసారు. నిబంధనలకు విరుద్ధంగా విజయలక్ష్మి లాడ్జి నిర్వహణ జరిగిందని పోలీస్ ప్రొటెక్షన్ మధ్య మున్సిపల్ కమిషనర్ లాడ్జ్ సీజ్ చేసారు.

## పేదల పెన్నిధి పుచ్చలపల్లి సుందరయ్యకు మండల కేంద్రంలో ఘన నివాళులు



**తుగ్గలి:**పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం రోజున సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సారధి సుందరయ్య తన ఆస్తిని పార్టీకి ఇచ్చేసి,చివరి వరకు నిరాడంబరంగా జీవించారని, భూస్వామ్య,పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా రైతు కూలీలను సంఘటితపరిచిన మహానేత అని ఆయన ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని ఆయన తెలియజేశారు.దేశంలో సిపిఎం పార్టీ తరఫున పట్టుదలతో పనిచేసి ఎంతోమంది ప్రజలను సిపిఎం పార్టీ వైపు మల్లెలా కృషి చేశారని ఆయన తెలియజేశారు.ఆయన సేవలకు గాను సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు ఎన్నికై ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మంచి సేవలు అందించి గుర్తింపును పొందారని మండల కార్యదర్శి శ్రీరాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల మండల కమిటీ నాయకులు రంగస్వామి,సూర్య నారాయణ రెడ్డి,సుధాకర్,ప్రసాద్, దేవదాసు,రైతు సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "కమ్యూనిస్టు గాంధీ" మా పుచ్చలపల్లి సుందరయ్య

**- రేణిగుంట లో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి**



**రేణిగుంట** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, "కమ్యూనిస్టు గాంధీ"గా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఆయన చిత్రపటానికి నారాయణ, దస్తగిరి కలిసి పూలమాల వేసి సిపిఎం కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. "రెడ్ సెల్యూట్" కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య.. మీ ఆశయాలను సాధిస్తాం. అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సుందరయ్య 1913, మే 1న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో జన్మించారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు 1930లో చదువును మధ్యలోనే వదిలి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అఖఎ(ఓ) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. 1964 నుండి 1978 వరకు ఆ పార్టీకి మొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. జీవితాంతం నిరాడంబరంగా జీవించి, పేదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాడారు.స్ఫూర్తిదాయక జీవితంసుందరయ్య ప్రజల మనిషిగా, సమసమాజ స్థాపన కోసం తన ఆస్తిపాస్తులను సైతం త్యజించి ప్రజల కోసం అంకితమైన మహనీయుడు. ఆయన చేసిన త్యాగాలు మరియు పాటించిన విలువలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఐదు మంది కొత్త కార్యకర్తలకు ఆక్సిలరీ నుండి క్యాండిడేట్ సభ్యత్వం ను భారతి, సులోచన, పద్మమ్మ, నారాయణ, దస్తగిరి లకు ఇవ్వడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట టౌన్ సిపిఎం పార్టీ కార్యదర్శి కె.ఈశ్వరమ్మ, భారతి, సులోచన, లక్ష్మమ్మ, పద్మమ్మ, మహాలక్ష్మమ్మ, నారాయణ, దస్తగిరి, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల రంగానికి కొత్త దిశ

**- 36 ప్రాజెక్టులకు స్పష్టమైన గడువులు - రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు**

**అమరావతి :** రాష్ట్రంలోని మొత్తం 36 ప్రాజెక్టులకు స్పష్టమైన గడువు పెట్టుకుని పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికత్ప పూర్తి చేయాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించడం జరిగిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఇరిగేషన్ ప్రాజక్టులపై సమగ్ర సమీక్ష జరిగిందని, ఇందులో 25 పాత ప్రాజెక్టులతో పాటు 11 కొత్త ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నీటిపారుటల శాఖకు నిర్ధేశించడం జరిగిందన్నారు. ప్రతి ప్రాజెక్టుకు శంకుస్థాపన, పురోగతి, పూర్తి గడువులు ఖచ్చితంగా నిర్దేశించబడటం జరిగిందన్నారు. 2026?2028 కాలానికి 36 ప్రాజెక్టుల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక?..గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన 25 ప్రాజెక్టులతో పాటు, సీఎం గుర్తించిన మరో 11 ప్రాజెక్టులను కలిపి మొత్తం 36 ప్రాజెక్టులకు స్పష్టమైన ప్రాధాన్యతా క్రమం, దశలవారీ గడువులు, అమలు ప్రణాళిక రూపొందించబడిందన్నారు. 2026 జూలై నాటికి పోలవరం ఒ.ఓ.అ ద్వారా ఉత్తరాంధ్రకు నీటి సరఫరా, గుంటూరు ఛానల్ మోడరేషన్ పనుల శంకుస్థాపన, తుంగభద్ర కొత్త 33 గేట్ల ప్రారంభం వంటి కీలక పనులు అమలులోకి వస్తాయన్నారు. 2026 ఆగస్టు నాటికి వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్?1 పూర్తి, అనంతపురం జిల్లాలో పేరూరు బ్రాంచ్ కెనాల్ శంకుస్థాపన, పాలేరు రిజర్వాయర్ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. 2026 అక్టోబర్ నాటికి హంద్రీ?నీవా (ఊబొూ) ఫేజ్?2 పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. నవంబర్ 2026లో నేరేడి బ్యారేజ్ శంకుస్థాపన జరగనుందన్నారు. 2026 డిసెంబర్ నాటికి పెన్నా?సర్వేపల్లి రిజర్వాయర్ పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. 2027 జనవరి నాటికి మద్దువలస స్టేజ్?2 పూర్తి కావడంతో పాటు నీవా బ్రాంచ్ కెనాల్ మూలపల్లి వరకు ప్రారంభం కానుందన్నారు. 2027 ఏప్రిల్ నాటికి హీరమండలం ఎత్తిపోతల లిఫ్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. 2027 జూన్ నాటికి నాగావళి?చంపావతి నదుల అనుసంధానం, బుడమేరు వరద రక్షణ పనులు, కొల్లేరు ప్రక్షాళన, ముక్త్యాల ఎత్తిపోతల పథకం మరియు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించబడిందన్నారు. 2027 జూలై నాటికి వంశధార స్టేజ్?2, చింతలపూడి ఎత్తిపోతల పథకం, మహేంద్రతనయ?గజపతినగరం బ్రాంచ్ కెనాల్స్, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. 2027 డిసెంబర్ నాటికి మూలపల్లి లిఫ్ట్ ద్వారా కళ్యాణి డ్యామ్ వరకు నీటి అనుసంధానం, మడకశిర బ్రాంచ్ కెనాల్, జంజావతి రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. 2028 డిసెంబర్ నాటికి తారకరామ సాగర్, వేదావతి ఎత్తిపోతల ప్రాజెక్టు, అనంతపురం జిల్లాలో భైరవానితిప్ప (ఖఖ), అప్పర్ పెన్నార్ ప్రాజెక్టులు, ఊబొూ విస్తరణ (కడప?రాజంపేట?కోడూరు), సోమశిల?స్వర్ణముఖి లింక్ కెనాల్, గోదావరి డెల్టా ఆధునీకరణ (ఒఎఆంఖీ సర్వే ఆధారంగా), ఞఖీఓఅ విస్తరణ (40,000 నుండి 80,000 క్యూసెక్లకు), ఊబొూ కోడూరు వరకు విస్తరణ, అలాగే వరికపూడిశల ప్రాజెక్టు పూర్తి చేయాలని సమగ్ర లక్ష్య ప్రణాళిక రూపొందించబడిందన్నారు. ఈ విధంగా 2026 నుండి 2028 వరకు రాష్ట్ర నీటిపారుదల రంగాన్ని సమూలంగా మారుస్తూ, ప్రతి ప్రాజెక్టుకు స్పష్టమైన లక్ష్యం, గడువు, అమలు దిశను ప్రభుత్వం ఖరారు చేసిందని మంత్రి తెలిపారు.



## పొగతో వాహనదారులకు ఇబ్బందులు



**గుంటూరు...**నల్లపాడులో రోడ్డు కాపర్ ఫాక్స్ బార్ ఎదురు మెయిన్ రోడ్డు పక్కన ఉన్న చెత్తను కాల్చడంతోపొగలు ఎగిసి పడుతున్నాయి. ఈ పొగ వాహనదారులకు ఇబ్బంది గా మారుతోంది. ఒక పక్క గుంటూరు జిల్లా కలెక్టర్ సీ.యం సాయి కాంత్ వర్మ,మున్సిపాలిటీ సిబ్బంది ఎవరు కుడా చెత్త తగులపెట్టవద్దు అని చెప్తున్నాను. కాని కొంత మందికి అది పట్టనట్టు చెత్తను కాలుస్తూనే ఉన్నారు.. దినికి సంబందించిన వారిపై చర్యలు తీసుకుంటారా లేదాఅని వేచి చూడాలి.

## కవాడిగూడలో మహిళ దారుణ హత్య



**హైదరాబాద్** నగరంలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవాడిగూడలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. కవాడిగూడలోని రత్నదీప్ బిల్డింగ్ నాలుగో అంతస్తులో శ్వేత అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తి కత్తితో పొడిచి హత్య చేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే గాంధీనగర్ పోలీసులు, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా నిందితుడి వివరాలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

## ఒస్మాన్నగర్ కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి వివేక్ శంకుస్థాపన



**సంగారెడ్డి,** కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రాపురం మండలం, ఒస్మాన్నగర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపడుతున్నారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రికి స్థానిక నాయకుల ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భవిష్యత్ తరాల మెరుగైన భవిత కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని మంత్రి అన్నారు.

## లులు హైపర్ మార్కెట్‌లో నాసిరకం నిల్వలు

**- పలు ఆహార పదార్థాలతో పురుగులు**

**హైదరాబాద్** కూకట్పల్లి లులు హైపర్మార్కెట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు జరిపారు. పలు ఆహార పదార్థాల్లో పురుగులు, నాసిరకం నిల్వలు గుర్తించారు. కిచెన్లో అపరిశుభ్రత, పాడైపోయిన కూరగాయలు, పురుగుల సంచారం వెలుగులోకి వచ్చాయి. గడువు సమీపించిన ఆహార పదార్థాలపై తప్పుదారి పట్టించే లేబుళ్లు వున్నట్లు అధికారులు గుర్తించారు. శనగపిండి, ఆటా, పప్పుల్లో పురుగులను గుర్తించారు. గడువు ముగిసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్తో ప్యాక్డ్ ఫుడ్ విక్రయం నడుస్తోంది. మాంస వ్యర్థాలతో మూసుకుపోయిన డ్రెయిన్లు వున్నాయి. సుమారు 150 కిలోల ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. కల్తీ, అధిక కృత్రిమ రంగుల అనుమానంతో ఆహార నమూనాలు సేకరించారు.

## నన్ను చంపాలని చూస్తున్నారు

**- పాస్టర్ అభినయ్ దర్శన్**

**విజయవాడ** పాస్టర్ ప్రవీణ్ పగడాల లాగే నన్ను చంపాలని చూస్తున్నారు. పోలీసులు విచారణ మీద నాకు నమ్మకం లేదని పాస్టర్ అభినయ్ దర్శన్ అన్నారు. మంగళవారం తనపై జరిగిన దాడి తరువాత మీడియాతో అయన మాట్లాడారు. ప్రవీణ్ పగడాల నాలుగు బ్రాండ్లు తాగి యాక్సిడెంట్ చేసినట్లు దొంగ సాక్ష్యాలు సృష్టించారు. నాపై దాడి చేసిన వారిని వదిలేసి, నా అనుచరులను అరెస్టు చేశారు. నేనే నాపై దాడి చేసుకున్నట్లు తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పాస్టర్లందరూ దొంగలే అనే తరహాలో చిత్రీకరిస్తున్నారు. నాపై దాడి వ్యవహారంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకి సంబంధం ఉందని అనుకోను. కొంతమందిపై నాకు అనుమానం ఉంది.. వారి పేర్లు త్వరలోనే బయట పెడతానని అన్నారు.

## వాటర్ వర్క్స్ జీఎం ఇంటిపై ఏసీబీ దాడులు



**సికింద్రాబాద్** హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ జనరన్ మేనేజన్ లక్ష్మీ కుమార్ ఇంటిపై ఏసీబీ దాడులు నిర్వహించింది. దాదాపు రూ. 1.05 కోట్ల రూపాయల నగదు, కేజీ బంగారం లభ్యం అయినట్లు సమాచారం. మల్లాపూర్, వెంకటరమణ కాలనీలో ఉన్నఅయన ఇంట్లో సోదాలు నిర్వహించి, రూ. 1.05 కోట్ల నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్లో 3 ఎకరాల భూమి, హైదరాబాద్లో 9 ఫ్లాట్లు, రూ. 100 కోట్లు వరకు ఆస్తులున్నాయని గుర్తించారు.

## నడిరోడ్డుపై మూడు వాహనాలు దగ్ధం

**రాజంపేట** రైల్వే కోడూరు మండలం బాలుపల్లి చెక్ పోస్ట్ వద్ద ప్రమాదం జరిగింది. ఆగి వున్న లారీని వెనుక నుంచి ఇన్నోవా కారు ఢీకొంది. ఆ ఇన్నోవా కారును మరో కారు ఢీకొంది. ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వారిని తిరుపతి ఆస్పత్రికి తరలించారు. మూడు వాహనాలు మాత్రం మంటల్లో దగ్ధం అయ్యాయి. అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

## సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఆందోళనలు

**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు రోడెక్కారు. నెల రోజులైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలేదని రోడ్డెక్కి నిరసనకు దిగారు. రాయపోల్ మండల పరిధిలోని వీరానగర్ వద్ద, దుబ్బాక మండలం తిమ్మాపూర్ వద్ద, సిద్దిపేట మండలం పుల్లూరు వద్ద రోడ్డుపై బైఠాయించారు. వర్షం పడితే తీరని నష్టం కలుగుతుందని, వెంటనే పంట కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్.

## భూ భారతి పేరిట అసైన్డ్ భూములు కొల్లగొడుతున్న కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్** కాంగ్రెస్ నేతలు భూభారతి పేరిట అసైన్డ్ భూమునలను కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఆరోపించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసైన్డ్ భూముల్లో ఎంపి వేం నరేందర్ రెడ్డి మైనింగ్ చేస్తున్నాడు. 2010లో, 2015లో వేం నరేందర్ రెడ్డి ఎలక్షన్ అఫిడవిట్లో అసైన్డ్ భూములు గురించి ఎక్కడా లేదు.. కాని 2026లోని ఎలక్షన్ అఫిడవిట్లో వాటి వివరాలు ఉన్నాయి. వేం నరేందర్ రెడ్డి భార్య విజయ లక్ష్మి పేరు మీద ఉన్న శ్రీ సాయి కృష్ణ గ్రానైట్స్ కంపెనీ కింద ఈ భూములు ఉన్నాయి. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసైన్డ్ భూముల సర్వే నంబర్, శ్రీ సాయి కృష్ణ గ్రానైట్స్ కంపెనీ ఉన్న భూములు ఒకటే సర్వే నంబర్ కింద ఉన్నాయి. అవి అసైన్డ్ భూములని ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ సంతకాలు కూడా ఉన్నాయి. ఇందులో కచ్చితంగా పాత మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రాత్ర కూడా ఉందని అయన అన్నారు.అందుకే వేం నరేందర్ రెడ్డి రాజ్య సభకి పోతు.. నువ్వు కూడా నా వెంట రా అని కలెక్టర్కి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో స్పెషల్ సెక్రటరీ పదవి ఇప్పించాడని అన్నారు.

## హనుమాన్ విగ్రహం ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**హనుమకొండ** న్యూ శాయంపేటలో ఉద్రిక్తత నెలకొంది. హనుమాన్ విగ్రహాన్ని గుర్తు తెలియను వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకుని విగ్రహ ధ్వంస స్థలానికి హిందూ సంఘాలు, భక్తులు భారీగా చేరుకున్నారు. న్యూ శాయంపేట ప్రధాన రహదారిపై ధర్నా కు దిగడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విగ్రహం ధ్వంసం చేసిన వారిపైన కఠినచర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేసారు. హనుమాన్ భక్తులు, బజరంగదళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్ఆరు. ఈ నేపథ్యంలో పోలీసులు హనుమాన్ భక్తులకు మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది.

## టీడీపీ ప్రచారాన్ని ఖండించిన వైసీపీ ఎమ్మెల్యే

**పాడేరు** పాస్టర్ అభినయ్ దర్శన్ పై దాడి ఘటనను ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తీవ్రంగా ఖండించారు. ఈ అంశంపై తనపై టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని అయన ఖండించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్ అభనయ్ దర్శన్పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి చేసిన వారిని ప్రజల ముందు నిలబెట్టి.. కఠినంగా శిక్షించాలి. ఈ దాడి తన అనుచరులు చేశారని కూటమి నాయకులు ప్రచారం చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక వైసీపీపై ప్రచారాలు చేస్తున్నారని అయన అన్నారు.

## పలు దొంగతనం కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసిన విజయవాడ సి.సి.యస్. పోలీసులు

**- నిందితుడి వద్ద నుంచి సుమారు 12.75 లక్షల విలువైన 85 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం**



ఇన్స్పెక్టర్ ఎం.కిషోర్ బాబు , సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పగలు సమయాలలో జరిగే దొంగతనాలను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ దొంగతనం జరిగిన కేసుల్లోని సంఘటనా స్థలానికి చేరుకొని, సాంకేతిక ఆధారాలను సేకరించి, అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగినది.ఈ నేపథ్యంలో ది.19.05.2026 తేదిన సాయంత్రం 04.00 గంటలకు సి.సి.యస్ ఇన్స్పెక్టర్ ఎం.కిషోర్ బాబు, మాచవరం క్రైమ్ ూఎ శంకర రావు కు రాబడిన పక్కా సమాచారం మేరకు వారి వారి సిబ్బందితో కలిసి మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని క్రీస్తురాజపురం ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి సుమారు 12.75 లక్షల విలువైన 85 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

## హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి

**- సిపి గౌస్ ఆలం**



**కరీంనగర్** కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా రెక్కి నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు:ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా,అందులోని ఫోటో,వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు.యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్: కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.సీసీటీవీ నిఘా రికార్డుల నిర్వహణ. ప్రతి హోటల్లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి.గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్-ఇన్ చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి.అనుమానాస్పద కదలికలపై నిఘా,లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు చేరవేయాలి.

## ధాన్యం తరలింపు అన్ లోడింగ్‌లో మరింత వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించినమిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమాకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని,తాగు నీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ,డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

## 'బ్యాడ్ బాయ్ కార్తీక్'
# మూవీ రివ్యూ!



తెలుగు తెరపై హ్యాండ్ సమ్ కటౌట్ గా కనిపించే హీరోలలో నాగశౌర్య ఒకరు. ఆరంభంలోనే వరుస విజయాలను అందుకుంటూ వచ్చిన నాగశౌర్య, ఆ తరువాత లవర్ బాయ్ ఇమేజ్ నుంచి బయటకి రావడం కోసం, యాక్షన్ పాళ్లు ఎక్కువగా ఉన్న కథలను ఎంచుకుంటూ వచ్చాడు. అలా ఆయన చేసిన సినిమానే 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఏప్రిల్ 17వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ నెల 15వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. కార్తీక్ (నాగశౌర్య) తన అక్కయ్య కస్తూరి (శ్రీదేవి విజయ్ కుమార్) ... బావ వాసు (అజయ్)తో కలిసి 'వైజాగ్' లో నివసిస్తూ ఉంటాడు. శ్రీదేవి అడ్వకేట్ గా పనిచేస్తూ ఉంటుంది. అదే వైజాగ్ లో సాయి విక్రమ్ (సాయి కుమార్) పోలీస్ ఆఫీసర్ గా ఉంటాడు. ఆయన కూతురు 'మహా' (విధి యాదవ్)ను కార్తీక్ ఇష్టపడుతూ ఉంటాడు. బీటెక్ పూర్తిచేసిన కార్తీక్, ఊళ్లో అల్లర చిల్లరగా తిరుగుతూ ఉండటంతో, అతణ్ణి పై చదువుల కోసం ఫారిన్ పంపించాలనే ఆలోచనలో కస్తూరి ఉంటుంది. 'కదిరి'లో వరదారెడ్డి (సముద్రఖని) గోవిందప్ప (మైమ్ గోపీ) మధ్య ఫ్యాక్షన్ గొడవలు నడుస్తూ ఉంటాయి. వరదారెడ్డి చెల్లెలు గోవిందప్ప అన్నయ్య మునెప్పను ప్రేమిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న వరదారెడ్డి, తన వాళ్లతో మునెప్పను చంపిస్తాడు. అప్పటి నుంచి వరదారెడ్డిపై ప్రతీకారంతో గోవిందప్ప రగిలిపోతుంటాడు. సరైన సమయం కోసం అతను వెయిట్ చేస్తూ ఉంటాడు. ఈ నేపథ్యంలోనే తన అక్కయ్య కస్తూరిని హత్య చేయించడానికి గోవిందప్ప ప్రయత్నిస్తున్న విషయం కార్తీక్ కి తెలుస్తుంది. అందుకు గల కారణం ఏమిటనేది తెలుసుకోవడం కోసం, కార్తీక్ వైజాగ్ నుంచి కదిరి వెళతాడు. అక్కడ ఏం జరుగుతుంది? కస్తూరి పై గోవిందప్పకి గల కోపానికి కారణం ఏమిటి? వరదారెడ్డితో ముడిపడిన ఆ అక్కాతమ్ముళ్ల గతం ఎలాంటిది? అనేది కథ. ఈ కథ వైజాగ్ – కదిరి మధ్య జరుగుతుంది. ఇది అక్కాతమ్ముళ్ల ఎమోషన్స్ కి సంబంధించిన కథ. ఈ రెండు పాత్రలతో పాటు అంతే ప్రధానమైనవిగా వరదారెడ్డి – గోవిందప్ప పాత్రలు కనిపిస్తాయి. ఈ నాలుగు పాత్రలను ప్రధానంగా చేసుకునే ఈ కథ ముందుకు వెళుతూ ఉంటుంది. ఇక ఆ తరువాత స్థానంలో సాయికుమార్ .. అతని కూతురు మహా (హీరోయిన్) పాత్రలు ముఖ్యమైనవిగా దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. ఒక వైపున వైజాగ్ లో తమ్ముడు గురించి అక్క ఆందోళన చెందుతూ ఉంటుంది. మరో వైపున కదిరిలో విలన్స్ మధ్య గొడవగా ఉంటుంది. ఈ రెండు ట్రాకుల మధ్య సంబంధం ఉందనే విషయాన్ని దర్శకుడు హింట్ ఇస్తూ వెళుతుంటాడు. ఆ ఫ్లాష్ బ్యాక్ ఏమిటనేది తెలుసుకోవాలనే కుతూహలంతో ప్రేక్షకులు ఉంటారు. దర్శకుడు ఈ విషయాన్ని రివీల్ చేసిన తీరు కూడా బాగుంది .. ఆ ట్విస్ట్ చాలా కీలకమైనదని కూడా అనిపిస్తుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ .. ఆ తరువాత కథపై ఆసక్తిని పెంచేదిలా ఉంటుంది. సెకండాఫ్ లో కార్తీక్ కోసం వరదారెడ్డి అనుచరులు గాలించడం .. అక్కాతమ్ముళ్ల ఫ్లాష్ బ్యాక్ రివీల్ అయ్యేవరకూ బాగానే అనిపిస్తుంది. ఇక ఎప్పుడైతే వెన్నెల కిశోర్ ఎంట్రీ ఇస్తాడో అప్పటి నుంచి కథ కాస్త కామెడీ వైపు టర్న్ తీసుకుని చప్పబడిపోయినట్టుగా అనిపిస్తుంది. నాగశౌర్య పాత్రను, సముద్రఖని .. మైమ్ గోపీ పాత్రలను డిజైన్ చేసిన తీరు బాగుంది. వాళ్ల నటన కూడా బాగుంది. కార్తీక్ .. అతని లవర్ కి సంబంధించిన రొమాన్స్ కి అవకాశం లేకుండా చేశారు. అందువలన ఆ వైపు నుంచి ఆడియన్స్ కి మిగిలేది నిరాశే. ఇక సాయికుమార్ పాత్రను డిజైన్ చేయడంలో కూడా క్లారిటీ లేదనిపిస్తుంది. అలాగే ఎలాంటి విషయం లేకుండా అజయ్ పాత్రను వదిలేశారు. రసూల్ ఎల్లోర్ ఫొటోగ్రఫీ బాగుంది. హారీస్ జైరాజ్ సంగీతం ఫరవాలేదు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ ఓకే. కథలోని అక్కాతమ్ముళ్ల ఫ్లాష్ బ్యాక్ కి సంబంధించిన ట్విస్ట్ బాగుంది. కానీ ఎమోషన్స్ వైపు నుంచి .. యాక్షన్ వైపు నుంచి నడిచే డ్రామా రొటీన్ గా అనిపిస్తుంది. రొమాన్స్ కి ఛాన్స్ ఇవ్వకపోవడం మరో లోపంగా అనిపిస్తుంది.

## ప్రతిసారి మగాడిదే
# తప్పని చెప్పలేం

### – జయం రవికి అండగా మీరా చోప్రా



తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) నటుడు జయం రవి విడాకుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారడమే కాకుండా, పరిశ్రమలోని ప్రముఖులు ఆయనకు అనుకూలంగా, వ్యతిరేకంగా చీలిపోయే పరిస్థితిని తెచ్చింది. విడాకులు మంజూరయ్యే వరకు తాను సినిమాల్లో నటించనని, తన చిత్రాలను విడుదల చేయనివ్వనని జయం రవి ప్రకటించడం, పెళ్లయిన నాటి నుంచి తాను నరకం అనుభవించానని మీడియా ముందు కన్నీరు పెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనికి తోడు, జయం రవితో లింక్ చేస్తూ ప్రచారంలోకి వచ్చిన గాయని కెనీషా.. నాటకీయంగా ఆయనతో తన అనుబంధానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ప్రకటించింది. మరోవైపు జయం రవి భార్య ఆర్తి 'నిద్రపోతున్న సింహాన్ని లేపవద్దు' అంటూ హెచ్చరించడం, ఆమెకు సీనియర్ నటి ఖుష్బూ మద్దతుగా నిలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో ఒకప్పటి కథానాయిక మీరా చోప్రా జయం రవికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. జయం రవితో సౌత్ సినిమాల్లో నటించే సమయం నుంచి తనకు మంచి పరిచయం ఉందని మీరా చోప్రా గుర్తుచేసుకున్నారు. జయం రవి విడాకుల వార్తలపై స్పందిస్తూ.. "ప్రతిసారి తప్పు మగవాడిదే అని చెప్పలేం. మహిళల పక్షాన ఉన్న చట్టాలను కొందరు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా నేను చూశాను. కాబట్టి పురుషుడి వైపు ఉన్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నాకు తెలిసినంత వరకు జయం రవి చాలా మంచి వ్యక్తి. ఆయన విషయంలో నిజం గెలుస్తుందని, న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాను" అని ఎక్స్ వేదికగా జయం రవికి పూర్తి మద్దతు ప్రకటించారు.

మీరా చోప్రా సినీ నేపథ్యం: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.జె. సూర్య దర్శకత్వంలో వచ్చిన 'అన్బే ఆరుయిరే' చిత్రంతో మీరా చోప్రా కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలుగులో 'బంగారం', 'వాన' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. గతంలో ఒక సినిమా దర్శక, నిర్మాతలపై ఆమె చేసిన పోరాటం అప్పట్లో మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ఆ తర్వాత దక్షిణాది చిత్రాలకు దూరమై బాలీవుడ్ (హిందీ) వైపు దృష్టి సారించిన ఆమె, ఇటీవల విడుదలైన సైలెంట్ మూవీ 'గాంధీ టాక్స్'కు నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించారు.

## గర్ల్‌ఫ్రెండ్ అంటే బానిస కాదు



ప్రముఖ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దర్శకత్వంలో సుధీర్‌రాజు, డి.వైష్ణవి నేహా నిర్మిస్తున్న చిత్రం 'లలిత'. 'గర్ల్‌ఫ్రెండ్ అంటే బానిస కాదు' అనేది ఉపశీర్షిక. అభిలాష్ పీలా, అఖిల్ వివాస్, నందిని ప్రధానపాత్రధారులు. వ్యక్తిత్వం కోసం నిలబడే ఓ మహిళ కథగా ఈ చిత్రం రూపొందిందని, సామాజిక నేపథ్యంతో సందేశాత్మకంగా ఈ సినిమా సాగుతుందని మేకర్స్ వెల్లడించారు. రఘుబాబు, పృథ్వీరాజ్, తాగుబోతు రమేశ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: టి.సురేంద్రరెడ్డి, సంగీతం: మణి, నాగరాజు, నిర్మాణం: కాస్మిక్ పవర్ క్రియేట్స్ ఎల్ఎల్‌పీ.

# దశాబ్దంలో ఒకసారి వచ్చే సినిమా

'మాటలతో కాదు..ఆటతో బరిలో గెలిచే మగతనం ఎవరికి ఉందో రమ్మను..' అంటూ ప్రత్యర్థులకు సవాలు విసురుతున్నాడు ఆటకూలీ పెద్ది. మరి ఆయన పోరు ఎవరి మీదో చూచాయగా తెలుసుకోవాలంటే ట్రైలర్ మీద ఓ లుక్కేయాల్సిందే. మెగాభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న రామ్‌చరణ్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం ముంబయిలో విడుదల చేశారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ట్రైన్ సీక్వెన్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఎమోషనల్‌గా సాగింది. పెద్ది తాలూకు ప్రపంచాన్ని పరిచయం చేయడం, అతన్ని క్రికెటర్‌గా, కుస్తీ యోధుడిగా, పరుగుల వీరుడిగా..ఇలా భిన్న ఆటల్లో ప్రావీణ్యం ఉన్నవాడిగా చూపించడం ఆసక్తిని పెంచింది. 'మీరు అందరూ నేను ఆడానని అనుకుంటున్నారు.. కానీ నేను పోరాడాను' అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. రామ్‌చరణ్ మాట్లాడుతూ 'ఇది చాలా నిజాయితీగా చేసిన సినిమా. ఓ యువకుడు గుర్తింపు కోసం చేసే ప్రయాణమిది. నా కెరీర్‌లో అత్యంత స్ఫూర్తివంతమైన సినిమా. ఇలాంటి సినిమాలు దశాబ్దంలో ఒకసారి మాత్రమే వస్తాయి. మగధీర, రంగస్థలం, ఆర్.ఆర్.ఆర్ లాంటి సినిమాలు తరచుగా రావు. 'పెద్ది' కూడా అలాంటి సినిమానే. నా లైబ్రరీలో ఎప్పటికీ దాచుకునే సినిమా' అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రధారులు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.



# కాక్‌టెయిల్ -2

## ఓ విభిన్నమైన ప్రేమకథ

రష్మిక మందన్న ప్రస్తుతం ముంబైలో బిజీబిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతిసనన్‌లతో కలిసి ఆమె నటించిన 'కాక్‌టెయిల్ 2' చిత్రం జూన్ 19న విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నది రష్మిక మందన్న. తాజాగా ముంబైలో ఈ చిత్రబృందం ఓ మ్యూజికల్ ఈవెంట్‌ని నిర్వహించింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ "కాక్‌టెయిల్ 2' ఊహలకు అందనంత గొప్పగా ఉంటుంది. ఇది చాలా భిన్నమైన సినిమా. ఈ డిఫరెంట్ ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. కృతిసనన్ మామూలుగానే చాలా హాట్. ఈ సినిమాలో మరింత అందంగా కనిపిస్తుంది. షాహిద్‌తో మా ఇద్దరి కెమిస్ట్రీ ఓ రేంజ్‌లో ఉంటుంది.
ట్రైలర్స్, టీజర్స్‌లో మీరు చూసింది చాలా తక్కువ. అసలు అప్‌డేట్స్ ముందున్నాయి. వాటికోసం మీతోపాటు నేనూ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ఇక 'కాక్‌టెయిల్ 2' సినిమా విషయానికొస్తే.. ఇదొక త్రిముఖ ప్రేమకథ అని తెలుస్తున్నది. హోమీ అదజానియా దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com